ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
27-12-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 106 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి


# ఇక సెలవు...

2 లో

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి..

## 7రోజులపాటు సంతాప దినాలు.. దేశ మాజీ ప్రధాని మన్మోహనడి శకం

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ (92) అస్తమయం.. ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న మన్మోహన్ సింగ్.. ఇంట్లో అకస్మాత్తుగా స్పృహకోల్పోయిన మన్మోహన్.. రాత్రి 8:06 గంటలకు ఎయిమ్స్‌లోని మెడికల్ ఎమర్జెన్సీకి తరలింపు.. రాత్రి 9:51 గంటలకు మన్మోహన్ కన్నుమూసినట్టు ఎయిమ్స్ ప్రకటన.. 1932 సెప్టెంబర్ 26న అవిభక్త భారత్‌లోని పంజాబ్ రాష్ట్రం లో జన్మించిన మన్మోహన్ సింగ్.. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా సేవలు అందించిన మన్మోహన్.. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో మన్మోహన్ ఒకరు.. 1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్‌లో ఆర్థికమంత్రిగా సేవలు.. ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా మన్మోహన్‌కు పేరు.. 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు.. ఐదు సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్ సింగ్.





# బెళగావిలో కాంగ్రెస్ మీటింగ్

## భారతదేశ మ్యాప్‌పై వివాదం

**బెంగుళూరు, డిసెంబర్ 26:**

కర్నాటకలోని బెళగావిలో కాంగ్రెస్ పార్టీ సమావేశాలు జరుగుతున్నాయి. 1924 నాటి స్మారక సమావేశాలను గుర్తుచేస్తూ.. ఇవాళ స్మారక మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగరం అంతా పోస్టర్లను ప్రదర్శించారు. అయితే ఆ పోస్టర్లపై ఉన్న భారత దేశ మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించారు. ఆ పోస్టర్లలో ఉన్న మ్యాప్‌లో.. పాక్ ఆక్రమిత గిల్‌గిత్ ప్రాంతం కానీ, చైనా ఆధీనంలో ఉన్న ఆక్సాయ్ చిన్ ప్రాంతం లేవని బీజేపీ ఆరోపించింది. ఆ రెండు

...మిగతాది 2 లో




# సిఎం రేవంత్ నా ఇమేజ్ దెబ్బతీశారు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26 :**

అల్లు అర్జున్ తన ఇంటి పరువును, ప్రతిష్టను భంగపరిచే విధంగా చెడుగా మాట్లాడుతున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేసారు సినీ నటుడు అల్లు అర్జున్. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో నేను బాధ్యత లేకుండా వ్యవహరించానని అసెంబ్లీలో సిఎం ప్రకటన చేశారు. మళ్లీ ఈ విషయం లేవనెత్తింది. ఈ సంఘటనలో నా తప్పు లేదని ఆయన అన్నారు. నాపై ఈ అపవాదు మోపడం ఏ మాత్రం

...మిగతాది 2 లో



# గ్రూప్-1 పరీక్షపై పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26 :**

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించొద్దని కోర్టుకు అభ్యర్థులు విజ్ఞప్తి చేస్తూ పలు పిటిషన్లు దాఖలు చేశారు. ఫలితాలు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టును కోరారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు.. ఫలితాలు నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్ 1 ఫలితాలు ప్రకటిస్తామని ఇటీవలే టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ప్రకటించారు.



2 లో

# సినీ ప్రముఖులకు తేల్చి చెప్పిన సిఎం

## ఇక నుంచి తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు

టాలీవుడ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాకిచ్చారు. ఇక నుంచి తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండని సినీ ప్రముఖులకు తేల్చి చెప్పినట్లు సమాచారం. గురువారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ టాలీవుడ్ ప్రముఖులతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని.. అసెంబ్లీలో చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామన్నామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.అలాగే.. "అభిమానులను కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదు. ఇకపై బౌన్సర్లపై సీరియస్‌గా ఉంటాము. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలి. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలి. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి" అని రేవంత్ చెప్పినట్లు సమాచారం.

# కామారెడ్డిలో విషాదం




**జయభేరి, నిజామాబాద్, డిసెంబర్ 26 :**

కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేగింది. ఒకే రోజు ఓ ఎస్సై, లేడీ కానిస్టేబుల్ సహా సహకారం సంఘంలో పని చేసే కంప్యూటర్ ఆపరేటర్ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు ఎస్సై సాయికుమార్, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పని చేస్తోన్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యం కావడంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. సదాశివనగర్ మండలం

...మిగతాది 2 లో

# వివాదంలో కోహ్లీ




**జయభేరి, మెల్ బోర్న్, డిసెంబర్ 26:**

భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ వివాదంలో చిక్కుకున్నాడు. బాక్సింగ్ డే టెస్టు సందర్భంగా గురువారం తొలిరోజున ఆసీస్ ఓపెనర్ శామ్ కొన్ స్టాస్ ను ఢీకొన్నాడని తెలుస్తోంది. అయితే దీనిపై ఐసీసీ చర్యలు తీసుకోవాని ఆసీస్ మాజీ సారథి రికీ పాంటింగ్, ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ డిమాండ్ చేస్తున్నారు. నిజానికి కొన్ స్టాస్ తో ఢీకొనడంతోపాటు అతనితో వాగ్వాదానికి కూడా కోహ్లీ దిగాడు. మరో ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా, అంపైర్లు జోక్యం చేసుకుని పరిస్థితి సద్దుమణిగేలా చేశారు. ప్రస్తుతం ఈ వివాదానికి సంబంధించిన క్లిప్పింగ్ చర్చనీయాంశమైంది. సోషల్ మీడియాలో అభిమానులు షేర్ చేస్తూ అసలేం

...మిగతాది 2 లో

# ఏపీ ప్రాజెక్టులపై చర్చ

**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 26:**

దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. బుధవారం సాయంత్రం ప్రధాని మోదీతో భేటీ అయిన చంద్రబాబు.. పలు కీలక అంశాలపై చర్చించారు.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పోలవరం ప్రాజెక్టుకి నిధులు, అమరావతికి రైల్వే లైన్, కేంద్ర సంస్థల తరలింపు వంటి అంశాలపై చర్చించారు. ఏపీ కీలక ప్రాజెక్టులకు నిధుల అంశంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానిని కోరారు. ఏపీ ఆర్థిక పరిస్థితులు రాష్ట్ర అభివృద్ధికి సహకారం అంశాలను..ప్రధాని మోదీ దృష్టికి సీఎం చంద్రబాబు తీసుకెళ్లారు.అమరావతి రాజధానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.15 వేల కోట్ల సాయాన్ని వేగవంతం చేయాలని కోరారు. విశాఖ రైల్వే జోన్ శంకుస్థాపనకు రావాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరారు.. పోలవరం నిర్మాణానికి సహకారంతో పాటు వరద సెస్‌కు అనుమతి ఇవ్వాలని కోరారు.ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రులు అమిత్‌షా, నిర్మలా

...మిగతాది 2 లో



▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు

**సంక్రాంతి సినిమాలు ముఖ్యం కాదు..**

సంక్రాంతి సినిమాలు ముఖ్యం కాదని, బెనిఫిట్ షోలు.. టికెట్ రేట్ల పెంపు అనేది చిన్న అంశం మాత్రమేనని, అది ఇష్యూ కాదని ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సిఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ ప్రముఖులు సమావేశమయ్యారు.ఈ భేటీ అనంతరం దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ..”నా ద్వారా సినీ పరిశ్రమ విషయాలు తెలపాలన్నారు. తెలుగు సినిమాలకు జాతీయ స్థాయిలో స్పందన వస్తోంది. తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆయన విజన్ తెలిపారు. సినీ పరిశ్రమను ప్రపంచ వ్యాప్తం చేయడమే మా లక్ష్యం. ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. సినీ పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనేది అపోహ మాత్రమే. హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. ఇండస్ట్రీలో కూడా ఒక పెట్టుకోమని సిఎం సలహా ఇచ్చారు. త్వరలో కమిటి ఏర్పాటు చేసి.. మీటింగ్ పెట్టుకుంటాం..15 రోజుల్లో కమిటీ రిపోర్ట్ సిఎంకు అందజేస్తాం” అని దిల్‌రాజు చెప్పారు.

## బెళగావిలో కాంగ్రెస్ మీటింగ్

ప్రాంతాలు జమ్మూకశ్మీర్‌లోనివే. ఈ వివాదంపై కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. పోస్టర్లలో ఏదైనా పొరపాటు ఉంటే, వాటిని తొలగిస్తామన్నారు. బహుశా కొందరు తప్పు చేసి ఉంటారు, వాటిని తొలగిస్తున్నామన్నారు. కావాలని బీజేపీ తమను అటాక్ చేస్తోందని, ఈర్ష్యకు మందు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి పట్ల బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. రాహుల్ గాంధీ మొహబత్ కి దుకాన్.. ఎప్పుడూ చైనా కోసం తెరిచి ఉంటుందని, ఈ దేశాన్ని ముక్కలు చేస్తారని, గతంలో చేశారని, మళ్లీ చేస్తారని బీజేపీ ఆరోపించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ పార్టీ భారతదేశ మ్యాప్‌ను సరిగా చిత్రీకరించలేదని బీజేపీ విమర్శించింది.సమావేశాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసు కేసు రిజిస్టర్ చేయాలని విజయపురా బీజేపీ ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాల్ డిమాండ్ చేశారు. ఇండియా మ్యాప్‌ను సరైన రీతిలో చిత్రీకరించని పక్షంలో అది ఉల్లంఘన అవుతుందన్నారు. తప్పుడు మ్యాప్‌ను ప్రచురించడం ఐపీసీలోని సెక్షన్ 74 ప్రకారం నేరం అన్నారు.నేషనల్ హానర్ యాక్టు ప్రకారం కూడా ఉల్లంఘనే అని పేర్కొన్నారు.

## సిఎం రేంత్ నా ఇమేజ్ దెబ్బతీశారు

సరైనది కాదని తెలిపారు. నగర పోలీసు కమిషనర్ సిపి ఆనంద్ ఖండిస్తూ, ఆదివారం ఈ వీడియో సంచలనంగా మారిందని, ఈ వీడియో మీడియాకు విడుదల చేశారు.చట్టం, న్యాయం ముందు అందరూ సమానమేనని కరీంనగర్ పర్యటనకు వెళ్లిన డిజిపి జితేందర్ కూడా ఈ విషయంపై స్పందించారు.సినిమా హీరో అయినంత మాత్రాన తను మామూలు మనిషే, ఒక పౌరుడే. అని మర్చి పోవద్దు అని ఆయన అన్నారు. అలా అయితే సిఎం రేవంత్ రెడ్డి కూడా చట్టం ముందు అందరూ సమానమేనని స్పష్టం చేశారు. తను చెప్పిన దానినే వ్యతిరేకిస్తారా? కోమటిరెడ్డి అల్లు అర్జున్ క్షమాపన చెప్పాలని మండిపడ్డారు. సినిమాకి పర్మిషన్ ఇచ్చింది ప్రభుత్వమేనని వారే అసలు ముద్దాయని సిపిఐ జాతీయ నాయకులు నారాయణ విరుద్ధంగా స్పందించారు. వీరితో పాటు బండిసంజయ్ తెలుగు ఇండస్ట్రీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబట్టారని ఆయన విమర్శించారు. అల్లు అర్జున్ పై జరిగిన సంఘటనకు సిఎం వ్యవహరించే తీరు కరెక్టు కాదని ఎంఐఎం నాయకులతో కలిసి టార్గెట్ చేశారని ఆరోపణ చేశారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేసే ఆరోపణను తీవ్రంగా ఖండించారు.

## కామారెడ్డిలో విషాదం

అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు లభ్యమయ్యాయి. అటు, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఎస్సై ఆచూకీ కోసం గాలించగా కొద్దిసేపటి తర్వాత గురువారం ఉదయం ఎస్సై మృతదేహం లభ్యమైంది.గాంధారి మండల కేంద్రానికి చెందిన శ్రుతి బీబీపేటలో పని చేస్తుండగా.. మెదక్ జిల్లాకు ) చెందిన సాయికుమార్ గతంలో బీబీపేట ఎస్సైగా పని చేసి బదిలీపై భిక్కనూరు వచ్చారు. ఎస్సై అక్కడ పని చేసిన సమయంలోనే వీరిద్దరికీ పరిచయం ఏర్పడిందని పోలీసులు భావిస్తున్నారు. వీరి ఆత్మహత్యకు గల కారణాలేంటి.? అసలేం జరిగింది.? అనేదానిపై ఆరా తీస్తున్నారు. భిక్కనూరు ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి స్విచ్చాఫ్ రావడంతో పోలీసులు ఆయన కోసం ఆరా తీయడం ప్రారంభించారు. అటు, బీబీపేట ఠాణాలో పనిచేస్తోన్న లేడీ కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్‌లో చెప్పి బయటకు వచ్చారు. మధ్యాహ్నం అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీరు గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్నారు.అయితే, శ్రుతి స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు పోలీసులు తెలపడంతో పేరెంట్స్ అధికారులను సంప్రదించారు. ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తో పాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. అలాగే, భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన చెప్పులు, నిఖిల్ చెప్పులు కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించగా లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రుతి మృతదేహాలు లభ్యమయ్యాయి. ఎస్సై ఫోన్ స్విచ్చాఫ్ అని వస్తుండడంతో ఆయన ఆచూకీ లభించలేదు. ఏం జరిగి ఉంటుందన్నది అంతుచిక్కడం లేదు. ముగ్గురూ కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్సై సాయికుమార్ మృతదేహం సైతం లభ్యం కావడంతో ఏం జరిగిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

## ఏపీ ప్రాజెక్టులపై చర్చ

సీతారామన్‌తో సమావేశం అయ్యారు. అమరావతి అభివృద్ధికి ఆర్థికంగా తోడ్పాటు అందించడంతో పాటు..పెండింగ్ నిధులు విడుదల పైన కేంద్ర ఆర్థిక మంత్రితో చంద్రబాబు డిస్కస్ చేశారు. ఇలా రోజంతా కీలకనేతలతో పలు అంశాలపై చంద్రబాబు కీలక చర్చలు జరిపారు.మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన, అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే ముఖ్యనేతల భేటీ జరిగింది. దీనికి కేంద్ర మంత్రి అమిత్ షా హాజరై వివిధ అంశాలపై మిత్రులతో చర్చించారు. ముఖ్యంగా జమిలి ఎన్నికల గురించి కొందరు ఆరా తీశారు. ఈ అంశంపై తొలి అడుగు పడిందని, జేపీసీ వేశామని ఇచ్చిన నివేదిక తర్వాత చర్చిద్దామని అన్నట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయన్న సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. రాబోయే ఎన్నికలపై నేతలంతా చర్చించినట్టు ఢిల్లీ సమాచారం.ఎన్డీయే నేతల సమావేశం తర్వాత ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో సమావేశమయ్యారు సీఎం చంద్రబాబు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయా మంత్రులతో చర్చించి సహకారం అందించాలని కోరారు. మంత్రుల నుంచి సానుకూలంగా సంకేతాలు వచ్చాయన్నది టీడీపీ నేతల మాట.అనంతరం ప్రధాని నరేంద్రమోదీ తో భేటీ అయ్యారు సీఎం చంద్రబాబు. దాదాపు గంటపాటు ఇరువురు వివిధ అంశాలపై చర్చించారు. తొలుత పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధానికి నిధులు సమకూర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు ముఖ్యమంత్రి. ఏపీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి ప్రధానికి వివరించారు.విజన్2047 డాక్యుమెంట్ కాపీని ప్రధానికి అందజేశారు ముఖ్యమంత్రి. గత ప్రభుత్వం 94 కేంద్ర పథకాల నిధులను దారి మళ్లించిందని విషయాన్ని వివరించారు. వాటిలో 74 పథకాలను పునఃప్రారంభించినట్టు తెలిపారు. ఏపీలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పే విషయం గురించి ప్రధానితో చర్చించారు సీఎం. ఈ ప్లాంట్‌కు అనుమతులతోపాటు ముడిసరకు కేటాయింపులపై చర్చ జరిగింది.రానున్న రోజుల్లో కొన్ని ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల విషయాన్ని ప్రస్తావించారు. దేశంతోపాటు తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై ఇరువు మధ్య చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. కూటమి సర్కార్‌కు పాజిటివ్ సంకేతాలు ఉన్నాయని వివరించారు. అందుకు సంబంధించి వివరాలను ప్రధాని ముందు పెట్టినట్టు తెలుస్తోంది. మొత్తానికి రానున్న కేంద్ర బడ్జెట్‌తో నిధుల విషయం ఏపీ పంట పండడం ఖాయమని అంటున్నారు.

# నిర్వీర్యమౌతున్న గ్రామీణ ఉపాధి పథకం

**మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 సంవత్సరాలు పూర్తి అయినా, గ్రామీణ పేదలకు పథకంలో పేర్కొన్న విధంగా పనులు కల్పించడంలో విఫలమైంది. గ్రామీణ పేదలకు సంవత్సరానికి 100 రోజులు పని కల్పించాల్సిన ఈ పథకం దినదిన గండం మారింది. 2005 ఆగస్టు 23న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పార్లమెంట్ ఆమోదించింది.**



**ఉపాధి పనులకు లభించే కూలీ, కూలీల కుటుంబ పోషణకు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.2020, -21లో రూ. లక్షా 9 వేల కోట్లు కేటాయిస్తే, 2022-, 2023లో రూ. 73 వేల కోట్లకు నిధుల కేటాయింపు తగ్గింది. 2024, -25 బడ్జెట్‌లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. 2021లో వేతన కూలీ 255 రూపాయలు ఉంటే, నేడు 305 రూపాయలుగా ఉంది. పెరిగిన వేతనం ప్రకారం తాజా బడ్జెట్‌లో రూ. లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఉపాధి కోల్పోయిన కుటుంబాలు. బడ్జెట్ కేటాయింపులు తగ్గటంతో ఉపాధి పని దినాలు కూడా తగ్గాయి. 2020-, 21లో ఉపాధి పథకం కింద పని చేసే కుటుంబాలు 7 కోట్ల 55 లక్షల ఉంటే, 2023లో 4 కోట్ల 68 లక్షలకు తగ్గింది. అంటే 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు ఉపాధి పనులకు దూరమయ్యారు. 2020,- 21లో సగటు కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే, నేడు 47 రోజులకు పడిపోయింది. వంద రోజులు పని చేసిన కుటుంబాలు 71,97,090 ఉంటే నేడు 44,97,113 గా ఉన్నాయి.ఉపాధి హామీ పథకం గురించి నియమించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ, వ్యవసాయ కూలీల వేతనాలకు దీటుగా ఉపాధి కూలీల వేతనాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించింది.**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని నార్పల మండలం బండమీదపల్లి గ్రామంలో 2006 ఫిబ్రవరి 2 ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రారంభించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 742 జిల్లాలు, 7,204 మండలాలు, 2,69,121 గ్రామ పంచాయతీల్లో ఈ పథకం అమల్లో ఉంది. ఆర్భాటంగా ప్రారంభించిన ఈ పథకం నిర్వీర్యమవుతున్నది.దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీ పథకం అమలు ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. ఉపాధి హామీ పథకం పనులకు ఇచ్చే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉంది. వేతనాల పెంపుదల నామమాత్రమే. గత సంవత్సరంతో పోలిస్తే గోవాలో 10.56,% కర్ణాటకలో 10.40% వేతనం పెరగగా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 3% మాత్రమే పెరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో 10.29% పెరుగుదల ఉంది. 2923 24లో సగటు దినసరి వేతనం 261 రూపాయలు. నేడు పెంచిన కూలితో 289 రూపాయలుగా ఉంది. వ్యవసాయ పనులకు 4నుండి 5 వందల రూపాయల దాకా రోజు కూలీ ఉంది. దీన్ని గమనిస్తే ఉపాధి కూలీలు ఎలా దోపిడీకి గురవుతున్నది అర్ధమవుతున్నది. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పోలిస్తే, ఉపాధి కూలీలకు పెరిగిన వేతనం నామమాత్రమే. ఉపాధి పనులకు లభించే కూలీ, కూలీల కుటుంబ పోషణకు సరిపోక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.2020, 21లో రూ. లక్షా 9 వేల కోట్లు కేటాయిస్తే, 2022, 2023లో రూ. 73 వేల కోట్లకు నిధుల కేటాయింపు తగ్గింది. 2024, 25 బడ్జెట్‌లో 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. 2021లో వేతన కూలీ 255 రూపాయలు ఉంటే, నేడు 305 రూపాయలుగా ఉంది. పెరిగిన వేతనం ప్రకారం తాజా బడ్జెట్‌లో రూ. లక్షా 30 వేల కోట్లు కేటాయించాలి. ఉపాధి కోల్పోయిన కుటుంబాలు.

బడ్జెట్ కేటాయింపులు తగ్గటంతో ఉపాధి పని దినాలు కూడా తగ్గాయి. 2020, 21లో ఉపాధి పథకం కింద పని చేసే కుటుంబాలు 7 కోట్ల 55 లక్షల ఉంటే, 2023లో 4 కోట్ల 68 లక్షలకు తగ్గింది. అంటే 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు ఉపాధి పనులకు దూరమయ్యారు. 2020, 21లో సగటు కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే, నేడు 47 రోజులకు పడిపోయింది. వంద రోజులు పని చేసిన కుటుంబాలు 71,97,090 ఉంటే నేడు 44,97,113 గా ఉన్నాయి.ఉపాధి హామీ పథకం గురించి నియమించిన పార్లమెంటరీ స్థాయి కమిటీ, వ్యవసాయ కూలీల వేతనాలకు దీటుగా ఉపాధి కూలీల వేతనాలు ఉండాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనం ఇవ్వాలని చెప్పింది. వ్యవసాయ కూలీల కనీస వేతనం 375 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ఉపాధి పథకం వేతనాల్లో రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసాన్ని పార్లమెంటరీ ప్యానల్ ఆక్షేపించింది.

దేశ వ్యాప్తంగా ఉపాధి వేతనాలు ఒకే విధంగా చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. వివిధ రాష్ట్రాల్లో ఉపాధి వేతనాలు 204 నుండి 318 రూపాయల మధ్య ఉన్నాయని తెలిపింది.తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురికావటమే కాకుండా, ఆ వేతనాన్ని కూడా కూలీలు పొందలేకపోతున్నారు. కూలీలకు ఇవ్వాల్సిన వేల కోట్ల రూపాయలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు పెడుతున్నాయి. 2023 జనవరి నాటికి కేంద్ర ప్రభుత్వం కూలీలకు 13 వేల కోట్ల రూపాయలు బకాయిపడిందని పార్లమెంటరీ ప్యానల్ తెలియచేసింది. 2024 ఏప్రిల్ నాటికి రూ. 20,751 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని బకాయిలపై ప్యానల్ ప్రశ్నలు వేసింది. కూలీల వేతనాలు పెంచటానికి ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని గ్రామీణాభివృద్ధి శాఖ (డిఒఆర్‌డి)ని కోరింది.ఎపిలో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వని ఫలితంగా కూలీలకు 2,300 కోట్ల రూపాయల బకాయిలు ఉండగా, తెలంగాణలో రూ. 200 కోట్లు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు ఉన్నాయి. స్వరాజ్ అభియాన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలుచేసిన ప్రజాప్రయోజనాల వాజ్యంపై న్యాయస్థానం స్పందిస్తూ ‘తీరుబడిగా వేతనాలు ఇస్తామంటే ఎలా కుదురుతుంది? కరువుసాయం చేయడమంటే ఏదో ముష్టి వేస్తున్నామన్న భావన, ఉండటం మంచి పద్ధతి కాదు’ అని వ్యాఖ్యానించింది.మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతికి నిలయంగా మారింది.

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకుల జేబులు నిండుతున్నాయి. కూలీల హాజరులో మోసాలు, కూలీలకు నెలల తరబడి వేతనాలు ఇవ్వకుండా తమ వద్దే ఉంచుకుని వడ్డీలకు ఇస్తున్న అధికారులు, కూలీల వేతనం తగ్గించి ఇవ్వటం, పనులు చేయకుండా, చేసినట్లు రికార్డులు సృష్టించటం వల్ల ఉపాధి పనుల్లో కోట్లాది రూపాయల అవినీతి జరుగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి పథకం నిధులను వేరే వాటికి మళ్లించటం వల్ల కూడా అనేక అవకతవకలకు కారణంగా ఉంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవినీతి, అవకతవకల గురించిన అనేక మోసాలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.ఎవరైనా ఉపాధి పనుల అవినీతి మోసాన్ని బహిర్గతం చేస్తే వారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. జార్ఖండ్‌లో ఉపాధి పథకం లో మోసాన్ని చూపించిన ఒక కార్యకర్త హత్య చేయబడ్డాడు. ఎన్‌జిఒలు నిర్వహిస్తున్న సామాజిక తనిఖీలపై అధికారుల బృందం రాజస్థాన్‌లో కేసులు వేశారు. తనిఖీలకు వ్యతిరేకంగా శక్తివంతమైన లాబీ ముఠాలు ఉన్నాయి. జనాభాలో 70 శాతం ప్రజలు, శ్రామిక శక్తి గ్రామీణ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వ్యవసాయమే నేటికీ దేశానికి కీలకంగా ఉంది.పాలకుల విధానాల వల్ల ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లిన శ్రామికులు కోవిడ్ కాలంలో ఉపాధిని కోల్పోయి తిరిగి గ్రామాలకు వచ్చారు. వారిని గ్రామాలు ఆదరించాయి. వారికి పని కావాలి.

అందుకు వ్యవసాయ పనులతో పాటు అదనంగా గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించినప్పుడే వారికి ఉపాధి లభిస్తుంది.సేద్యపు భూమి కొద్ది మంది భూ కామందుల చేతుల్లో బందీగా ఉంది. వారి బంధనాల నుండి భూమిని విముక్తి చేసి పేదలకు భూ పంపిణీ జరిగినప్పుడే ఉపాధి సమస్య పరిష్కారంతో పాటు వలసల నివారణ జరుగుతుంది. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం భూములు పంచదు. ప్రజలే పోరాడి సాధించుకోవాలి. అందుకోసం పోరాడుతూనే, గ్రామీణ ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని, రోజు కూలీ 500 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలి.



## దేశం ఒక గొప్ప కుమారుడిని కోల్పోయింది

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థిక వేత్త, మహా నాయకుడు, సంస్కరణ వాది అన్నింటికి మించి గొప్ప మానవతావాది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఒక గొప్ప కుమారుడిని కోల్పోయిందని సీఎం ఒక సందేశంలో అవేదన వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల ముఖ్యమంత్రి సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని సీఎం తెలియజేశారు. నిర్ణయాలు తీసుకోవడంలో సమగ్రత, పారదర్శకత అన్నింటికీ మించి మానవీయ స్పర్శను జోడించేవారని, నవ భారత శిల్పుల్లో మన్మోహన్ సింగ్ ఒకరని కొనియాడారు. రాజకీయ, ప్రజా జీవితంలో గౌరవ మర్యాదలు ఎలా పాటించాలో ఆయన తన ప్రవర్తన ద్వారా చూపించారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## మాజీ ప్రధానిమంత్రి మరణం భారత దేశానికి తీరని లోటు

మాజీ ప్రధాని ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి & గ్రామీణ నీటిపారుదల, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. మాజీ ప్రధాని మంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి భారత ఆర్థిక వ్యవస్థ కు తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు. మన్మోహన్ సింగ్ మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని వేడుకున్నారు. 1991లో పీవీ నర్సింహారావు ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని 2004 లో ఈ దేశ ప్రధాన మంత్రిగా ఉపాధి హామీ సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్య లతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలుపుతూ చరిత్ర పుటల్లో మన్మోహన్ సింగ్ నిలుస్తారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## వివాదంలో కోహ్లీ

జరగిందని ఆరా తీస్తున్నారు. ఇన్నింగ్స్ 11వ ఓవర్ ను బుమ్రా వేశాడు. మూడో బంతిని కొన్ స్టాస్ ఆడగా అది విరాట్ కోహ్లీ దగ్గరికి వెళ్లింది. దాన్ని తీసుకుని నాన్ స్ట్రైకర్ ఎండ్ నుంచి స్ట్రైకర్ వైపు కొన్ స్టాస్ వెళుతుండగా, అతడిని కోహ్లీ ఢీకొట్టాడు. అయితే ఇది ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని వీడియో చూస్తే తెలుస్తోంది. అయితే తనను ఢీకొట్టిన తర్వాత కొన్ స్టాస్ ఏదో మాట అనగా, దానికి కోహ్లీ జవాబిచ్చాడు. ఈ అంశం ఇద్దరి మధ్య వాగ్వాదానికి దారి తీసింది. ఆ తర్వాత ఆటగాళ్లు, అంపైర్ల చొరవతో ఈ వివాదం సద్దుమణిగింది. దీనిపై తాజాగా పాంటింగ్, వాన్ చర్చ లేవనేత్తారు.

**కోహ్లీని శిక్షించాలి..**

తన దారిన తాను వెళుతున్న కొన్ స్టాస్ ను కోహ్లీనే ఢీకొట్టాడని, తన దారి మార్చుకుని మరీ కొన్ స్టాస్ కి అడ్డు తగిలాడని పాంటింగ్ ఆరోపించాడు. అత్యంత అనుభవం కల ఆటగాడు, స్టార్ ప్లేయర్ ఇలాంటి పని చేయడం సరికాదని పేర్కొన్నాడు. మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని కోహ్లీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాడు. మరోవైపు అతనికి వాన్ కూడా వంతపాడుతున్నాడు. తాను ఆడినప్పుడు ప్లేయర్లపై స్లెడ్జింగ్ కు పాల్పడి, మైదానంలోనే పలుమార్లు క్రికెటర్లను హెచ్చరించిన పాంటింగ్ కు ఇప్పుడు ఐసీసీ రూల్స్ గుర్తొచ్చాయా..? అని భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇక భారత్ అంటే గిట్టని వాన్.. పాంటింగ్ తానా అంటే తందానా అని పాడుతున్నాడని సోషల్ మీడియాలో కొంతమంది అభిమానులు సెటైర్లు విసురుతున్నారు. అయితే ఈ అంశంపై ఐసీసీ రూల్ బుక్ ఏం చెబుతోందంటే.. ఎవరైనా ప్లేయర్ లేద సహాయక సిబ్బంది, అంపైర్లను కానీ ఉద్దేశ పూర్వకంగా ఢీకొడితే అది ఆర్టికల్ 2.12 కింద శిక్షార్హమైన నేరంగా పరిగణించబడుతుంది. దీనికి తప్పును బట్టి, మ్యాచ్ నిషేధం లేదా మ్యాచ్ ఫీజులో జరిమానా విధిస్తారు. అయితే దీనిపై ఐసీసీ రిఫరీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తాజాగా ఈ అంశంపై ఐసీసీ విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఒకవేళ లెవల్ 2 నేరం అని తేలిస్తే నిషేధం, లెవల్ 1 నేరం అని తేలిస్తే జరిమానా విధిస్తారని సమాచారం. దీనిపై త్వరలోనే నిర్ణయం రావచ్చని తెలుస్తోంది. ఇక బాక్సింగ్ డే టెస్టులో తొలి రోజు ఆటముగిసే సరికి ఆసీస్ 86 ఓవర్లో 311/6 చేసింది.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**



బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం అప్రజాస్వామికం అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం ఉదయం ఎటువంటి నోటీసుల జారీ చేయకుండా ఇంట్లోకి చొరబడి బలవంతంగా అరెస్టు చేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరమ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ ,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి లతో కలిసి వారి అరెస్ట్ ను ఖండించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్న ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన బాద్యత ఎస్సి ఎస్టి కమీషన్ చైర్మన్గా చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కేవలము చెత్త కాగితాలకె పరిమితమైన కమీషన్ ను ఎటువంటి ఫిర్యాదులు పరిష్కారం లేకుండా కుప్పలుగా ఉన్న అన్ని సమస్యలును పరిష్కరించి ఎస్సీ ఎస్టీ కమీషన్ పట్ల ఒక భరోసా నమ్మకం కలిపించిన మంచి నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ అని గుర్తు చేశారు. అదే విదంగా వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారముతో మంత్రి హరీష్ రావు నాయకత్వంలో వైద్య ఆరోగ్యశాఖలో కీలకంగా పని చేస్తూ గణనీయంగా మార్పులు తీసుకురావడంలో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత ఏ పిలుపు ఇచ్చిన అటు ఉద్యమంలో అటు గత కేసీఆర్ ప్రభుత్వంలో నేడు ప్రతిపక్షములో నిరంతరం ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే వ్యక్తి ఎర్రోళ్ల అని అన్నారు . రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడుగుతున్న ప్రతి ఒక్కరిపై ఏదో విదంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అని అనడానికి సాక్ష్యం ఈ అక్రమ అరెస్టు లేనని తెలిపారు. ప్రజా పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని అన్నారు.ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారని అన్నారు. రోజురోజుకూ కాంగ్రెస్ పై ప్రజల్లో పెరిగిపోతున్న వ్యతిరేఖాతాను ఎలా ఆపాలో తెలియక ప్రధాన ప్రతిపక్షాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై సర్వశక్తులు ఒడ్డుతున్నారని అన్నారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతి కాంగ్రెస్ తీసుకొస్తుందని మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు అని ,ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, నాయకులు ఉమర్, బైరం శివకుమార్, మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## ఘనంగా సీపిఐ ఆవిర్భావ వేడుకలు

**జయభేరి, ఎల్బీ నగర్:**

సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ సామిడీ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి హాజరై సాయుద పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించి... అనంతరం సిపిఐ జెండాను ఎగరవేశారు. రష్యా లో విప్లవం విజయవంతమై కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడ్డాక... భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పాలన విముక్తి జరిగి కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడాలని దేశవ్యాప్తంగా ఉన్న మేధావులు 1925లో సిపిఐ పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు. నాటినుండి నేటి వరకు సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో, కార్మికుల హక్కుల పరిరక్షణలో, తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పాత్ర కీలకమైనదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖునీ చేసి, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందని... ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండపడ్డారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రజా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## ఏలూరి హాస్పిటల్ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



**జయభేరి, ఉప్పల్ :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ దగ్గర దమ్మాయిగూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏలూరి హాస్పిటల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్ ఎండీ భాను చందర్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేషధారణలో నిహన్ష్

# మేడిపల్లి మండలంలో సిపిఐ పార్టీ ఘనంగా శతాబ్ది ఉత్సవాలు

**జయభేరి, మేడిపల్లి :**



మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన దండు రమేష్ జరగగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ గారు పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ మాట్లాడుతూ అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం(రష్యన్) కాంతిరేఖలు ప్రపంచ నలుదిశలకు ప్రసరించినట్లు బ్రిటిష్ వలన పాలనలో మగ్గుతున్న మన దేశంలోకి ప్రవేశించాయి బొంబాయి, మద్రాస్, కలకత్తా తదితర నగరాలలో అభ్యుదయ కాముకులై యువకులు కొందరు బృందాలుగా ఏర్పడి రహస్యంగా పనిచేస్తూ కార్మికులను సంఘాలుగా ఆర్గనైజ్ చేయసాగారు. అరుదుగా లభించే మార్క్సిస్ట్ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతను పెంచుకున్నారు. కమ్యూనిస్టు ఒక వైపు జాతీయోద్యమంలో భాగంగా పనిచేస్తూ మరోవైపు రైతులు, కార్మికుల్ని సంఘటితం చేయసాగారు. విద్యార్థులుగా, విప్లకారులుగా విదేశాలకు వెళ్లి పలువురు అక్కడ కమ్యూనిస్టులుగా మారారు. అటువంటి వారిలో కొందరు 1920 లో సమావేశమై కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కాగా 1925 డిసెంబర్ ఆఖరి వారంలో ఉత్తర ప్రదేశ్ కాన్పూర్ లో భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక మహాసభ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో నీ కమ్యూనిస్టు గ్రూపులగా వారు అక్కడికి చేరుకున్నారు. 1925 డిసెంబర్ 25 నుంచి 29 వరకు కాన్పూర్ లో పెండాల్లో ప్రత్యేక తొలిసారి సమావేశమైనారు. 26వ తేదీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సి.పి.ఐ) ఏర్పార్టును అధికారికంగా ప్రకటించారు. మనదేశంలో కమ్యూనిస్టు పార్టీ శాస్త్రీయ సోషలిజం సిద్ధాంతాన్ని మన దేశంలోకి తెచ్చింది. ప్రాచుర్యం కలిగించింది. ఆ సిద్ధాంతం వెలుగులోనే కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి, మహిళా సంఘాలను ఏర్పాటు చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే ప్రమీల,బీసీ సంఘం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బాపరాజు, మహిళా సమైక్య మండల కార్యదర్శి & అధ్యక్షులు సి.హెచ్ మాధవి, జ్యోతి, బి కే ఎం యు మండల కార్యదర్శి & అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి జి నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి కనకయ్య, ఆటో యూనియన్ మండల కార్యదర్శి దండు మధర్, సిపిఐ పార్టీ మండల నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, నీలిమ, భారతమ్మ, మణెమ్మ, లక్ష్మి, సత్తమ్మ భీమరాజు, ఏడుకొండలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే రైతుల భూ సమస్యలు పరిష్కారం

- అడ్డగూడూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి



**జయభేరి, అడ్డగూడూర్ :**

ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చినాక రాష్ట్రములో సామాన్యుల పేదల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 అర్వోఆర్' భూభారతి' చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని అడ్డగూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములు, సీలింగ్ భూములు, ఇనాం భూములు, సాదాబైనామా లాంటి ఇంకా ఎన్నో భూ సమస్యలు ఈ భూభారతి ద్వారా పరిష్కరించబడతాయన్నారు. గత ప్రభుత్వంలో కొండనాలుక కూ మందేస్తే ఉన్ననాలుక ఊడిందన్నట్లు ఈ దరిద్రపు ధరణితో ప్రజలు ఎన్నో. ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి వళ్ళ సామాన్య పేద ప్రజలకు ఎం ఉపయోగము లే దన్నారు. ఏళ్ళు గడిచిన భూ సమస్యలు పరిష్కారం కాకా సతమతము అయినవారెంతోమంది ఉన్నార న్నారు. భూభా రతి చట్టం ద్వారా సమస్యలకు సత్వర పరి ష్కారం లభిస్తుం దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతుల కళ్ళల్లో ఆనందం నింపడమే అని యువజన కాంగ్రెస్ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు బైరెడ్డి సందీప్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## మాజీ ఎంపి పరామర్శించిన హరీష్ రావు


**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూలు మాజీ ఎంపీ మందా జగన్నాథంని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయ వెంట ఎమ్మెల్యే లక్ష్మీ రెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ మంత్రులు దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి తదితరులున్నారు.

# అక్రమ నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న అధికారులు..!?

- దమ్మాయిగూడ మున్సిపల్ లో కీసర వెళ్లే మెయిన్ రోడ్ ప్రగతి నగర్ లో అక్రమ షెడ్ నిర్మాణం
- ఖజానాకు గండిపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు

**జయభేరి, దమ్మాయిగూడ :**





దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణదారులు ఆడింది ఆట చేసింది పనిగా మారిపోతున్న ఈ తరుణంలో అక్రమ నిర్మాణాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడం.. ఒకవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగే విధంగా కనిపిస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని కీసర వెళ్లే మెయిన్ రోడ్డు ప్రగతి నగర్ లో అక్రమ షెడ్ నిర్మాణం. అక్రమార్కులు ధర్జాగా రాత్రికి రాత్రి అక్రమ షెడ్ నిర్మాణం చేస్తుంటే అధికారులు ఎంచేస్తున్నారు అనేది అంతుచిక్కడం లేదు? మున్సిపల్ ఆదాయం సమకూర్చే విభాగాల్లో టౌన్ ప్లానింగ్ ప్రథమ పాత్ర పోషిస్తుంటే... అక్రమ నిర్మాణాలతో ఖజానాకు గండిపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారు? అక్రమంగా ఒక భారీ షెడ్ నిర్మిస్తున్నారనే విషయం తెలిసిన అధికారులు మాత్రం పట్టించుకోరు.. అడిగిన సమాధానం చెప్పరు.. ఇక ప్రజా ప్రతినిధులు మౌనం వహిస్తూ ఇదంతా డ్రామా చూస్తుంటారు.. ఈ క్రమంలో అక్రమాలకు అడ్డాగా మారిన దమ్మాయిగూడ మున్సిపల్... కీసర వెళ్లే మెయిన్ రోడ్డులో రాత్రికి రాత్రి అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నా.. పట్టించుకునే నాథుడే కరువయ్యాడు అక్రమ నిర్మాణాల పై గతంలో ఎన్నోసార్లు కథనాల రూపంలో ప్రచురించిన సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవరించడం ఎంతవరకు సమంజసం? ఈ అక్రమ షెడ్ నిర్మాణాల పై సంబంధిత అధికారులు స్పందించి.. ఇప్పటికైనా హైడ్రా అధికారులు చొరవ తీసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## సహస్ర మెడికల్ షాప్ ప్రారంభోత్సవం



**జయభేరి, మేడిపల్లి :**

పిర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని సాయి ఐశ్వర్య రోడ్ నెంబర్ 3 నందు సహస్ర మెడికల్ షాప్ ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్, TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. వ్యాపార అభివృద్ధికి ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పప్పుల అంజి రెడ్డి, కాలనీ వాసులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర ఎర్రజెండాది
- గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ.



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా గజ్వేల్ ఆర్ఎన్ఆర్ కాలనీ పల్లెపాహడులో గ్రామ కార్యదర్శి కొండకింది పోచయ్య గజ్వేల్ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి శివలింగ కృష్ణ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ల 1925 డిసెంబర్ 26వ తారీఖున నిర్మించి నేటికీ 100 సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ అనేకమైన పోరాటాలు చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులై 10 లక్షల ఎకరాలు పేదలకు పంచి పెట్టిన ఘనత చిరంజీవి కేవలం భారత కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన అన్నారు ఎప్పటికైనా పేద ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేదికేవలం సిపిఐ పార్టీ అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొండి రాజా రుద్రారం బిక్షపతి నరసయ్య కనకయ్య బిక్షపతి మల్లయ్య యాదమ్మ సాయిలు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ పరిశీలన

- మూడు చింతలపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ పర్యటన
- సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచన



**జయభేరి, డిసెంబర్ 24:**

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో సామరస్యంగా మాట్లాడుతూ డాక్యుమెంట్ల వివరాలను సేకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సర్వే అధికారులకు సూచించారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్, లింగాపూర్ తండాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే మోబైల్ యాప్ ద్వారా నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు సర్వే నిర్వహిస్తున్న అధికారులు దరఖాస్తుదారులతో సౌమ్యంగా, ప్రశాంతంగా మాట్లాడుతూ వారి వివరాలను సేకరించాలని, సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని సూచించారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ సర్వే అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే మోబైల్ యాప్ ద్వారా ఏ విధంగా వివరాలు నమోదు చేస్తున్నారని ఎంపిడిఓ ను అడిగి తెలుసుకున్నారు.

తొందరపాటుగా కాకుండా జాగ్రత్తగా తప్పులు జరుగకుండా మోబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. మోబైల్ యాప్ లో నమోదు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి రోజుకు ఎన్ని దరఖాస్తు వివరాలు నమోదు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అయితే ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ప్రశ్నించగా, యాప్ చాలా స్లోగా ఉందని, ఫోటోలు సేవ్ అవ్వడానికి చాలా సమయం పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. యాప్ లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈఈ శ్రీనివాస మూర్తి, తహాసీల్దారు నర్సింహారెడ్డి, ఎంపిడిఓ వత్సలాదేవి, డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతి, కార్యదర్శి శోభ రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మెదక్ లో సిఎం ను కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

మెదక్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరియు మెదక్ చర్చి శతాబ్ది వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మరియు ములుగు మండల అద్యక్షుడు శ్రీనివాస్ గుప్త, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు అనీల్ రెడ్డీ కలిశారు. అనంతరం శాలువ కప్పి స్వాగతం పలికారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మార్కెట్ చైర్మన్



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నర్సారెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పంపిణీ చేశారు. తాళ్ల లావణ్య, మంగలి అరుణ, సాయికుమార్, కవిత గార్లకు 60 వేల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జగదేవ్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, నక్క రాములు, శివారెడ్డి, రమేష్ గౌడ్, అజ్గర్, అంజి ముదిరాజ్, ఉపేందర్, అరుణ్, డప్పు గణేష్, శ్రావణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలంలోని జబ్బాపూర్ గ్రామనికి చెందిన సుధాకర్ స్వప్న వివాహానికి గజ్వేల్ నియోజకవర్గ నాయకులు వినోద్ కుమార్ మరియు రంగంపేట మాజీ సర్పంచ్ స్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## అల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ ఫెడరేషన్ కప్ పోటీలు

- న్యాయనిర్ణేత డాక్టర్ ఏ.వి రామారావు




**పరవాడ:**

స్థానిక దేశపాత్రుని వాస్తవ్యులు ఉక్కు ఉద్యోగి ద్రోణరత్న అవార్డు గ్రహీత డాక్టర్ ఏవి రామరావు 30 వ ఫెడరేషన్ కప్ పోటీలకుగా న్యాయనిర్ణేతగ వ్యవహరించనున్నారు అని ఎస్.ఎం.ఎస్ 1 విభాగ అధిపతి బాలకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అతనిని ఉక్కు నాయుకులు కె. ఎస్. ఎన్.రావు అప్పారావు, రమణమూర్తి, డి.ఎస్.రెడ్డి, సుబ్బయ్య లు అభినందించారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం, రాయ్ పూర్ లో జరుగు పోటీలకు మన ఉక్కు ఉద్యోగి న్యాయనిర్ణేతగ వ్యవహరించడం ప్లాంట్ కి గర్వకారణమని చెపుతూ రామారావు ను దుశ్శశాలువా, జ్ఞాపిక తో తన విభాగ అధికారులు ఆచార్యులు, వేణుగోపాల్, కిషోర్, కుమార్ స్వామి, రాములు ఘనంగా సత్కరించారు. ఈ ఘనత సాధించడం ప్లాంటులోనే మొదటిసారి అని తెలిపారు.


## చెక్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో గతంలో ప్రమాదం జరిగిన ఠాగూర్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ లో విషవాయువు పీల్చి ప్రాణాల కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం స్థానిక మండలం రెవెన్యూ ఆఫీసులో చెక్కలను పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చెక్లను పంపిణి చేశారు. వీరితోపాటు మండల రెవెన్యూ ఆఫీసర్ అంబేద్కర్, జనసేన, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, వియ్యపు చిన్న, విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, పరవాడ మండలం మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, మండలంలో వివిధ గ్రామాల సర్పంచ్లు, ఠాగూర్ ఫార్మా కంపెనీ యాజమాన్యం, పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల భూములలో పోసిన మట్టిని అమ్ముకుంటున్న మట్టి వ్యాపారులు

- రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా మట్టిని అమ్మతున్న వైనం



**జయభేరి, వర్గల్, డిసెంబర్ 26:**

రాత్రీ వేళలో గుట్టుచప్పుడు కాకుండా మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు మట్టి వ్యాపారులు... వివరాల్లోకి వెళ్లితే సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం జబ్బపూర్ గ్రామంలో సర్వే నంబర్ 76 లో కెనాల్ లో తీసిన నల్ల మట్టిని గత సంవత్సరం క్రితం తన పొలంలో పోసుకుంటునని నల్ల మట్టిని డంపు చేసుకున్నారు. ప్రభుత్వం మారగానే డంపు చేసిన మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. జబ్బపూర్ లో కెనాల్, ఔటర్ రింగురోడ్డు కోసం పట్టా భూములను సేకరించడం జరిగింది. ఆ కెనాల్ లో తీసిన నల్ల మట్టి అంత ఇంకో రైతు భూమిలో సర్వే నంబర్ 76 లో పోశారు.
విషయము కాస్తా రెవిన్యూ అధికారులకు తెల్వడంతో రావడంతో అక్కడికి చేరుకొని వారిని అడగడంతొ వారు తమ భూములలో చదును చేయడం కోసం పోసుకుటమని రెవిన్యూ అధికారులకు చేపడంతో వెనుతిరిగారు. సంవత్సర కాలంగా ఉన్న నల్ల మట్టిని ప్రభుత్వం మారడంతో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎవరైతే భూమి కోల్పోయిన పట్టా రైతులు ఉన్నారో మట్టిని రైతుల భూములలో పోస్తమని అప్పుడు చెప్పి ఇప్పుడూ అమ్ముకోవడం ఏంటని ప్రశ్నించారు. ఐన బెదరకుండా ప్రభుత్వం మాది మీరు ఏం చేసుకుంటారో చేసుకోదని భూ కోల్పోయిన పట్టాదారులను మట్టి వ్యాపారులు బెదిరిస్తున్నారు. మా భూముల నుండి మట్టి తీసి ఇప్పుడు అమ్మడం సరికాదని అడ్డుపడ్డారు. అలాగే అధికారులు పట్టించుకోని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# కేవల్ కిషన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- సిపిఎం గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 23వ వర్ధంతి సభ
- సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కేవల్ కిషన్ స్ఫూర్తితో సిద్దిపేట జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య అన్నారు కేవల్ కిషన్ గారి 63వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ కేవల్ కిషన్ గారు 1950లో తాసిల్దార్ ఉద్యోగం వచ్చిన వదిలిపెట్టి ప్రజాసేవకు అంకితమయ్యారని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మెదక్ ప్రాంతంలో భూ పోరాట ఉద్యమాలు నిర్వహించారని వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడం జరిగిందని అన్నారు చెరువుల నిర్మాణం కోసం, మరమత్తుల కోసం ఉద్యమాలు చేసి సాధించడం జరిగిందని అన్నారు తనకు సంబంధించిన భూమిని కూడా పేదలకు పంచడం జరిగిందని తెలిపారు ప్రజా ఉద్యమాలు చేస్తున్న క్రమంలో భూస్వాముల గుండాల చేతిలో చేగుంట మండలం పొలంపల్లి వద్ద హత్యకు గురయ్యాడని అన్నారు. అతని మరణానంతరం కేవలం కిషన్ కుటుంబ సభ్యులు మెదక్ మున్సిపల్ చైర్మన్గా, ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగిందని అన్నారు ఆయన స్ఫూర్తితో మెదక్ గ్రామాలలో తమ కుటుంబంలో పుట్టిన ఆడపిల్ల మగ పిల్లలకు కిషన్ పేరుతో నామకరణాలు చేశారని అన్నారు 60 సంవత్సరాలు దాటినా ఇప్పటికీ కేవలం కిషన్ సమాధి వద్ద ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జాతర నిర్వహిస్తారని అన్నారు కేవల్ కిషన్ గారి స్ఫూర్తి తీసుకొని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక మనుధర్మ శాస్త్ర విధానాలపై పోరు సలుపుతామని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు భవిష్యత్తు లో జరిగే ఉద్యమాలకు ప్రజలు సహకారం అందించాలని ప్రత్యక్షంగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు సిపిఎం నాయకులు బండ్ల స్వామి మండల కార్యదర్శి రంగారెడ్డి వెంకట చారి ఐలయ్య రాణి రాజు ప్రవీణ్ రాజులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్జిఎన్ఆర్జిఎస్ పనులను పరిశీలించిన

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీలో జరుగుతున్నటి మంజురు అయ్యిన అభివృద్ధి పనుల పై ఇటీవల గ్రామ జనసేన నాయుకులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్జిఎన్ఆర్జిఎస్ రోడ్డులు మీద జిల్లా కలెక్టర్కు ప్రజా సమస్యల పరిష్కారా వేదికలో పిర్యాదు చేయడంతో గురువారం జిల్లా ఉన్నతిధికారులు గ్రామంలో జరిగినటువంటి రహదారులు పరిశీలించడం జరిగింది. గ్రామంలో జరిగినటువంటి సిమెంట్ రోడ్డులు నిర్మాణాలు గురించి ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకొన్నారు.



ఈ రహదారుల పరిశీలన కార్యక్రమంలో అనకాపల్లి ఈఈపిఆర్ఐ కె .వీరన్న నాయుదు, పీడీ పూర్ణిమ దేవి, పెందుర్తి డిఈఈ రమణ మూర్తి, పరవాడ ఏ ఈ కె స్వాతి, పంచాయతి కార్యదర్శి బి రజని, సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు, మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, ఎంపిటీసి అర్జిల్లి దేవిరవి, స్కూల్ చైర్మన్ అర్జిల్లి కృష్ణ, మత్స్యకార నాయకులు కోవిరి పెద్ద ముత్యాలు, కోవిరి చిన ముత్యలు, గనగళ్ళ కంచిన, అర్జిల్లి బంగారి, చింతకాయల తాతారావు, బొంది కృష్ణ, చింతకాయల దేముడు, చింతకాయల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనా నడుస్తుంది

- రాష్ట భాజపా ఐటి సెల్ నాయకులు ఏర్పుల వెంకటరమణ

**జయభేరి, గజ్వేల్, డిసెంబర్ 26 :**

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనా నడుస్తుందని బిజెపి సీనియర్ నాయకుడు ఏర్పుల వెంకటరమణ అన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు ఏర్పుల వెంకటరమణ మాట్లాడుతూ సంవత్సరం పూర్తి చేసుకున్న రేవంత్ సర్కార్ ఎన్నికల లో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, ప్రజా సంక్షేమ పాలన పక్కనపెట్టి, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇటీవల అసెంబ్లీలో సినీ నటుడు అల్లు అర్జున్ పై సుదీర్ఘమైన చర్చ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, గురుకులాల్లో చనిపోతున్న విద్యార్థులు గుర్తుకు రావడం లేదా అని అన్నారు , ప్రజల సమస్యలపై పోరాడకుండా ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వహిస్తుందని అన్నారు, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశం పురోగమిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన బిజెపి పార్టీ సభ్యత్వాలకు మంచి స్పందన వచ్చిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జయకేతనం ఎగురవేస్తుందని, తెలంగాణలో బిజెపి బలపడుతుందని అన్నారు.

## ఫార్మా పరిశ్రమల ప్రమాదాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ :**


ఫార్మా పరిశ్రమలలో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ చేసి వాటి పై చర్యలు చేపట్టాలని మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ తాజాగా యాక్టర్స్ జనరిక్ ఫార్మా పరిశ్రమలో మణి శంకర్ 29 విధి నిర్వహణలో ఉండగా కంటిలో మెటల్ పడడం వలన ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి విశాఖపట్నం తరలించారు. అలాగే రక్షిత డ్రగ్ ఫార్మా ఇద్దరు కార్మికులు అస్వస్థతకి గురయ్యారని , ఠాగూర్ లాబరేటరీ 30 మంది చికిత్స పొందగా ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ,కెమిక పశ్చిమ బెంగాల్ కి చెందిన ఒక్క కార్మికుడి గాయపడ్డాడు , విజయ శ్రీ ఇద్దరు కార్మికులు ఆసుపత్రి పాలయ్యారు. స్మైల్ ఎక్స్ ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఆల్కలీ మెటల్ ఒక్క కార్మికుడు మృతి చెందగా 5 మంది ఆసుపత్రి పాలయ్యారు. అక్టోరియా ఒక్క కార్మికుడు మృతి చెందాడు. ఫార్మా పరిశ్రమంలో ప్రమాదాల అదుపు చేయవలసిన యాజమాన్య భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. కార్మికులకు రక్షణ కల్పించడం లేదు. ఈ ప్రమాదాలు అన్నిట్ల పైన ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు జరిగిన ప్రమాదాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచడం నిర్లక్ష్యం వ్యవహరించడం వాళ్లనే ప్రమాదాలు తీవ్రత పెరుగుతుందని గని శెట్టి పేర్కొన్నారు. ప్రమాదాలు అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు పరిశ్రమల భద్రత పై ఆడిట్ నిర్వహించి కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# జీతం రూ. 13 వేలు..
# 21.59 కోట్లు మోసం

**జయభేరి, ముంబై, డిసెంబర్ 26 :**

సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ.. భారీ అవినీతి చేసి దొరికిపోతూ ఉంటారు. అయితే కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కాకపోయినా.. ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తూనే భారీగా సంపాదించేవారు ఉంటారు. అందుకే చాలా కాంట్రాక్ట్ ఉద్యోగాలను లక్షలు పోసి కొనుగోలు చేసి దక్కించుకునేవారిని మనం చూస్తూనే ఉన్నాం. అయితే అలాంటి ఒక చిన్న కాంట్రాక్ట్ ఉద్యోగి.. ఏకంగా రూ.21 కోట్ల అవినీతి చేసి దొరికిపోయాడు. అయితే అతడి జీతం కేవలం రూ.13 వేలు కాగా.. అక్రమంగా కోట్లు కూడబెట్టాడు. పైగా సంపాదించిన అవినీతి సొమ్ముతో జల్సాలు చేయడమే కాకుండా.. తన లవర్‌కు కూడా కోట్లు ఖర్చు పెట్టి భారీగా బహుమతులు ఇచ్చాడు. సంపాదించేది వేలల్లో ఖర్చు పెట్టేది కోట్లల్లో అయ్యేసరికి.. అందరికీ అనుమానం వచ్చింది. అసలు అతడి సంగతేంటా అని ఆరా తీస్తే.. బాగోతం బయటపడింది. మహారాష్ట్రలో జరిగిన ఈ వ్యవహారం ఇప్పుడు తీవ్ర సంచలనం రేపుతోంది. మహారాష్ట్రలో ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి అవినీతి బాగోతం బయటికి రావడంతో అంతా ముక్కున వేలేసుకుంటున్నారు. హర్ష్ కుమార్ క్షీరసాగర్ అనే వ్యక్తి.. డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా.. రూ.13 వేలకు చేరాడు. అయితే అక్కడ ఉన్న లొసుగులను పక్కాగా అర్థం చేసుకున్న హర్ష్ కుమార్ క్షీరసాగర్ తనకు తెలిసిన మరో వ్యక్తితో కలిసి అక్రమ దందా మొదలుపెట్టాడు. ఎవరికీ దొరక్కపోవడంతో.. ప్రభుత్వం నుంచి ఏకంగా రూ. 21.59 కోట్లు మోసం చేశారు. వీరిద్దరూ కలిసి ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఛత్రపతి శంభాజీనగర్‌లోని డిపార్ట్‌మెంటల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం నుంచి ఈ డబ్బును స్వాహా చేశారు.అయితే ఈ దొంగిలించిన సొమ్ముతో నిందితుల్లో ఒకరు తన ప్రియురాలి కోసం ఛత్రపతి శంభాజీ నగర్ ఎయిర్‌పోర్టుకు ఎదురుగా ఉండే అత్యంత లగ్జరీ అపార్ట్‌మెంట్లో 4 BHK ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. అంతేకాకుండా బీఎండబ్ల్యూ కారు, బీఎండబ్ల్యూ బైక్ కొన్నారు. ఇక తన లవర్ కోసం నగరంలోని ఒక నగల వ్యాపారి నుంచి వజ్రాలు పొదిగిన గాజులను కూడా కొని గిఫ్ట్ కింద ఇచ్చేశాడు. ఇక ఈ అవినీతితో ప్రమేయం ఉన్న మరో మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగి యశోదా శెట్టి భర్త బీకే జీవన్ రూ. 35 లక్షల విలువ చేసే ఒక ఎస్‌యూవీ కారును కూడా కొనుగోలు చేసినట్లు అధికారుల విచారణలో తేలింది.

ప్రస్తుతం ప్రధాన నిందితుడు హర్ష్ కుమార్ క్షీరసాగర్ తన కారు తీసుకుని పరారీలో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది.ప్రభుత్వ నిధుల కోసం ఇండియన్ బ్యాంక్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ పేరుతో ఓపెన్ చేసిన అకౌంట్ నుంచి నిందితులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఆ అకౌంట్ నుంచి డబ్బులు తీయాలంటే డిప్యూటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సంతకం అవసరం కాగా.. అయితే కాంప్లెక్స్‌లోని కాంట్రాక్టు ఉద్యోగులైన హర్ష్‌కుమార్ క్షీరసాగర్, యశోదా శెట్టి, ఆమె భర్త బీకే జీవన్‌లు ఇండియన్ బ్యాంకుకు ఇచ్చే పత్రాలను ఫోర్జరీ చేశారు. ఇక ఆ ఫేక్ డాక్యుమెంట్‌స్‌ను ఉపయోగించి ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను యాక్టివేట్ చేసి.. ఆ అకౌంట్ నుంచి తమ అకౌంట్లలోకి కోట్లాది రూపాయల నిధులను ట్రాన్స్‌ఫర్ చేసినట్లు వెల్లడైంది. డిపార్ట్‌మెంటల్ డిప్యూటీ డైరెక్టర్ 6 నెలల తర్వాత ఈ కుంభకోణాన్ని గుర్తించడం గమనార్హం. దీనికితోడు వీరిద్దరూ కాంట్రాక్ట్ ఉద్యోగులు అయినా.. వారి జీవన విధానం, కార్లు, బైక్‌లు, ఫ్లాట్‌ల విషయం తెలిసి.. వారిపైనా మొదట అనుమానం రాగా.. విచారణలో వాళ్లే నిందితులు అని తేలింది.







# ఆసరా పెంపు ఎప్పుడూ..?

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26:**

ఆ అవ్వ అడుగుతంది.. పింఛన్ పెంపు ఇంకెప్పుడని. మూడు చక్రాల అన్న ధీనంగా చూస్తున్నడు.. నెలానెలా వచ్చే 'ఆసరా' పెంపు కోసం. బీడీలు చుట్టే సోదరి నిరీక్షిస్తోంది.. హస్తం పార్టీ హామీ నెరవేరేదెప్పుడో అని.. ఇక నిరుపేద బతుకులు గూడు కోసం ఏడాదిగా నిరీక్షిస్తున్నారు. వీళ్లే కాదు.. రూ.2,500 నగదు తమకెప్పుడిస్తరని ఆడపడుచులు ఊరూరా ఎదురుచూస్తున్నారు. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ అమలు కోసం పడిగాపులు కాస్తున్న వారే..కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది దాటింది. ఎన్నికల ముందు ఆ పార్టీ ఊరూరా ప్రచారం చేపట్టింది. అధిష్టానంను రప్పించి హామీలను గుప్పించింది. స్వయంగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ ఆరు గ్యారెంటీలకు తమ హామీ అంటూ అభయం అందించారు. పవర్‌లోకి రాగానే మహాలక్ష్మి, రైతు భరోసా, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత అందిస్తామన్నారు. రాష్ట్ర నేతలు సైతం ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందిస్తూ ఓట్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తో, హస్తం పార్టీ ఇస్తున్న హామీలను నమ్మో జనం మూడు రంగులకు జై కొట్టారు. రేవంత్ సర్కారు కొలువు తీరింది. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తెచ్చింది. మిగతా హామీలు కూడా త్వరగానే నెరవేరుతాయని అంతా భావించారు. అయితే ఏడాది కాలంలో రైతు రుణమాఫీ, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ వంటివి మాత్రమే అమల్లోకి వచ్చాయి. మెజార్టీ లబ్ధిదారులు ఉండే ఆసరా పింఛన్ పెంపు, నిరుద్యోగ భృతి, ఆడపడుచులకు ఆర్థిక సాయం వంటివి ఇంకా షురూ కాలేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ప్రస్తుతం నడుస్తోంది. అయితే సొంత జాగా ఉన్న వారికే తొలిప్రాధాన్యం అంటూ సర్కారు పేర్కొంటున్న నేపథ్యంలో స్థలం లేని నిరుపేదలకు నిరీక్షణే మిగలనుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అన్నదాతలు చాలా మంది రుణమాఫీ కాక సర్కారుపై విమర్శలు గుప్పిస్తుండగా.. రైతు భరోసా ఇంకెప్పుడో అంటూ మిగతా వారు నిట్టూరుస్తున్నారు.ఇక సర్కారు నుంచి వినిపించే మాట మరో రకంగా ఉంది. ఆరు..నూరైనా అన్ని హామీలు నెరవేనుస్తామంటోంది. తమది 'గరీబీ హఠావో నినాదం' ఇచ్చిన పార్టీ అని చెబుతోంది. సంక్షేమం, అభివృద్ధి తమకు రెండు కళ్లు అంటూ పేర్కొంటోంది. గత సర్కారు చేసిన ఆరు లక్షల కోట్ల అప్పుల వల్లే ఆలస్యమవుతోంది అంటోంది. నిండుకున్న ఖజానా నిత్యం కనిపిస్తున్నా అప్పులకు వడ్డీలు కడుతూనే ఒక్కో హామీని ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తున్నామని స్పష్టం చేస్తోంది. ఈ 'ఇందిరమ్మ రాజ్యం'లో ప్రతీ నిరుపేద మొములో చిరునవ్వు చూడడమే తమ లక్ష్యమంటోంది. అయితే ఓ వైపు అప్పులు.. మరో వైపు హామీలు.. ఇది రేవంత్ సర్కారు ముందున్న ప్రధాన సవాళ్లు. రానున్న రోజుల్లో వీటిని ఏవిధంగా సమతూకం పాటిస్తూ ముందుకు తీసుకెళతారన్నది సర్వత్రా ఆసక్తికర అంశం

# మనువాదం మహా ప్రమాదం

- చుక్కయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి

**జయభేరి, హన్మకొండ, డిసెంబర్ 26:**




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనుస్మృతి నీ దగ్ధం చేశారు ఈరోజుతో 97 సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాంనగర్లోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగంమనుస్మృతి అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయినా అంబేద్కర్ సమాజంలోని అధిక సంఖ్యాకులకు హక్కులు లేకుండా చేసిన మనుస్మృతిని ఈరోజు దగ్ధం చేశారు, అంతటి మేధావి ఆగ్రహానికి గురైన ఈ మనుస్మృతి కారణంగా వేలాది సంవత్సరాలుగా శూద్ర కులాలు, అస్పృశ్యులు ఆభరణాలు, ఆస్తి, అధికారం లేకుండా సమాజంలో అవమానాలకు గురవుతూ బ్రతికారని అంటరానివారీగా కొందరిని చిత్రీకరించి ఒక మనిషిని సాటి మనిషి ముట్టుకునే వీలు లేకుండా ఆధిపత్య వర్గాలు ముఖ్యంగా బ్రాహ్మణ ఆధిపత్యం గల ఈ సమాజంలో శ్రామిక వర్గాలను మేదోపరంగా బానిసలుగా మార్చి వెట్టి చాకిరి చేయిస్తూ ఆ ఫలాలను ఆధిపత్య వర్గాల వారు అనుభవిస్తూ ఆనందించారని, ఒక చెరువులో నీళ్లు తాగనివ్వకుండా అంటరాని వారిని అడ్డుకున్నప్పుడు ఈ అంటరానితనం మూలాలు ఈ మనుస్మృతిలో ఉన్నాయని దీన్ని అంతం చేసినప్పుడే ఈ సమాజంలో వివక్షతలు అన్ని అంతరించి ఈ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ అంతమై శూద్ర కులాలకు కూడా హక్కులు లభిస్తాయి అని దాని ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ మనుస్మృతిని దగ్ధం చేశారన్నారు. కాబట్టి అన్ని వర్గాల ప్రజలు మనుస్మృతికి వ్యతిరేకంగా లౌకికవాద దృక్పథంతో రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని ఆ విధంగా కృషి చేస్తున్న కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీకి రైతు సంఘం అండగా ఉంటుందని భరోసనిచ్చారు.

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా బానిసలుగా మార్చి సమాజంలోని అధిక భాగం జనాభాకు అనేక హక్కులు లేకుండా చేసిన మనుస్మృతిని అంబేద్కర్ దగ్ధం చేశారని కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదే మనస్మృతిని భారత రాజ్యాంగంగా ఈ దేశంలో అమలు చేస్తామని అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారుస్తామని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది, అందులో భాగంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత కలహాలు సృష్టించి, కులాలు, తెగల మధ్య అల్లర్లు సృష్టించి తమ మత ఎజెండాను అమలు చేయడానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అమలు కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా కుల దురహంకార హత్యలు విపరీతంగా జరుగుతున్నాయని గణిభవించిన మనుస్మృతి దీనికి ప్రధాన కారణం అందుకే రాబోవు కాలంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, రాజ్యాంగ రక్షణకు మనుస్మృతి నీ మట్టుపెట్టడమే పరిష్కారమని అందుకు అన్ని వర్గాల ప్రజలు మేధావులు కెవిపిఎస్ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, సిఐటియు జిల్లా నాయకులు కారు ఉపేందర్, కెవిపిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు జన్ను సాంబయ్య, ఉమాకర్, మధుకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రెడీ అవుతున్న హైడ్రా యాప్

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర 26:**



చెరువులు, కుంటలను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై గత కొన్ని నెలలుగా హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. హైదరాబాద్ నగరంలో చెరువుల ఆక్రమణ, ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు ఏర్పాటైన హైడ్రా.. భవిష్యత్తు తరాలకు ఓ మంచి నగరాన్ని అందించాలన్న సంకల్పంతో ఏర్పాటైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ప్రణాళికతో నిర్మాన అనుమతితో సంబంధం లేకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటివరకు 27 ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టి సంచలనం సృష్టించిన రంగనాథ్.. పలు జిల్లాల్లోనూ హైడ్రా ఏర్పాటు చేయాలనే అభ్యర్థనపై ఆయన స్పష్టమైన వివరణిచ్చారు.హైడ్రా ఏర్పాటుకు ముందు ఇచ్చిన అనుమతులు చెల్లుతాయని, ఆ నిర్మాణాలను కూల్చబోమని రంగనాథ్ స్పష్టం చేశారు. కాలనీ సంఘాలు చేస్తున్న ఫిర్యాదులకు తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎఫ్‌టీఎల్‌లో ప్రజలు నివాసం ఉంటున్న భవనాలు కూల్చమని తెలిపారు. ప్రజలు నివాసం ఉంటున్న ఎలాంటి భవనాలు కూల్చబోమన్న ఆయన అక్రమ నిర్మాణాలపైనే హైడ్రా చర్యలు ఉంటాయని అన్నారు. గుండ్లపోచంపల్లి చెరువులోకి ఓ ప్రైవేటు సంస్థ కలుషిత జలాలను విడుదల చేస్తుందంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కమిషనర్.. నెల రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని చెప్పారు. ఇప్పటికైతే కాలుష్య నియంత్రణ మండలికి కంప్లైంట్ చేయండని సూచించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లపై క్లారిటీ రాగానే హైడ్రా మొబైల్ యాప్ అందుబాటులోకి తెస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. మీరెక్కడున్నా సరే మీ ప్రాంతం చెరువులో ఉందా, లేదా అన్న విషయాన్ని సులువుగా తెలుసుకోవచ్చారు. గూగుల్ మ్యాప్స్ ద్వారా బఫర్‌జోన్‌లు తెలుసుకునే అవకాశం ఇస్తామని చెప్పారు. సఫిల్ గూడ, ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజ్ గిరి ప్రాంతాల్లోని చెరువుల ఆక్రమణలపై వచ్చిన ప్రశ్నకు కమిషనర్.. బఫర్ జోన్ లో అయినా, ఎఫ్టీఎల్ లో అయినా జూలై 2024కు ముందు కట్టిన ఇళ్లను కూల్చేస్తామన్నారు. కొత్తగా ఆక్రమణలు జరగకుండా హైడ్రా కాపాడుతుందన్నారు. చెరువులు, నాలాలను ఆక్రమిస్తే అది ఎవరైనా సరై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. చెరువులు ధ్వంసం కాకుండా చూసుకోవడమనే తమ లక్ష్యమని, కర్తవ్యమని చెప్పారు. అలా అని కూల్చివేతలనూ ఆపమని స్పష్టం చేశారు. కూలగొట్టడం ఒక్కటే హైడ్రా పని కాదని 12 చెరువుల పునరుద్ధరణ చేపడుతున్నట్లు వివరించారు.పలు జిల్లాల్లో హైడ్రాను ఏర్పాటు చేయాలనే దానిపై కొందరు ప్రశ్నించగా.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీస్తున్నారని కమిషనర్ చెప్పారు. ప్రస్తుతం రాజధానిలోని ఓఆర్ఆర్ పరిధిలోనే హైడ్రా పని చేస్తుందని స్పష్టం చేశారు.ఆక్రమణలపై హైడ్రాకు ఇప్పటికే 6 వేలకు పైగా ఫిర్యాదులందాయని రంగనాథ్ చెప్పారు. 2025 నుంచి ప్రతి సోమవారం ట్యాంక్‌బండ్ బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 1.30గంట నుంచి 3.30గంటల మధ్య తాను ఫిర్యాదులను స్వీకరిస్తున్నామన్నారు. తాను అందుబాటులో లేకపోతే 7207923085 నెంబర్‌కు వివరాలు పంపొచ్చునని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేసారు.



# ఏబీవీపీ 43వ రాష్ట్ర మహా సభలు

- ఏబీవీపీ 43వ తెలంగాణ రాష్ట్ర మహా సభలలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ రాష్ట్ర గురుకుల పాఠశాలల, హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల స్థితి గతుల పై తీర్మానం ప్రవేశ పెట్టడం జరిగింది

**జయభేరి, దేవరకొండ :**

రెసిడెన్షియల్ విద్యార్థులతో సమానంగా... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా వారితో సమానంగా డైట్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు ఇవ్వాలి. RTE Act ప్రకారం.. ప్రభుత్వ అనుమతి పొందిన ఏ పాఠశాల కూడా విద్యార్థులకు పరీక్ష పెట్టి అడ్మిషన్ ఇవ్వకూడదు.. అట్లా అయితే గురుకులాలు, మోడల్ స్కూల్స్ కు ఎందుకు.. పెడుతున్నారు.. మనం చదువు చెప్పేది.. ఏ స్థాయి విద్యార్థుల కో.. ఆలోచన చేయండి... మేలుకోకపోతే విద్యార్థులు అందరూ ఇతర పాఠశాలల బాటే... రాష్ట్రం లోని పాఠశాలలు అన్ని ప్రభుత్వ సెమిరెసిడెన్సియల్ పాఠశాలలుగా మార్చాలి. రెసిడెన్షియల్' విద్యార్థుల మాదిరి మెనూ, కాస్మెటిక్ చార్జీలు అందజేయాలి. ఒకే తరహా భోజనం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అందించాలి. అన్ని పార్టీల ఎంఎల్ఏ లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలి. ఒకే తరహా భోజనం అమలు అయే టట్లు చూడాలి..ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా తీసుకోవాలి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్



**జయభేరి, డిండి :**

డిండి మండలంలోని ఏ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో డిండి మాజీ సర్పంచ్ కాశన్న కూతురి అశ్విని నరేష్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, మాజీ ఎంపీపీ జాను యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, యాదగిరి రావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ఉన్న ఆ బేస్ పైనా దెబ్బకొడుతున్న పవన్



**జయభేరి, అమరావతి :**

వైసీపీకి ఎంత ఎదురు గాలి వీచినా గిరిజన ప్రాంతాల్లో మాత్రం పట్టు నిలుపుకుంది అరకు పార్లమెంట్ సీటును గెల్చుకుంది. అరకు, పాడేరు ఎమ్మెల్యే సీట్లనూ గెల్చుకుంది. సిక్కోలు నుంచి నెల్లూరు వరకూ వైసీపీకి వచ్చిన రెండు సీట్లు అవే. పార్టీ అభ్యర్థులు బలమైన వారు కాదు. పార్టీ బలం మీదనే వారు గెలిచారు. ఇప్పుడు ప్రాంతాల్లో ముఖ్యంగా గిరిజన వర్గాల్లో వైసీపీని పూర్తి స్థాయిలో దెబ్బకొట్టేందుకు పవన్ కల్యాణ్ వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారు. ఇటీవల గిరిజన ప్రాంతాల్లో పవన్ పర్యటించారు. ఓట్లు వేయకపోయినా మీకు సమస్యలు తీరుస్తామని చెప్పారు. ఓట్లు వేసిన వాళ్లు గిరిజనుల్ని దోచుకున్నారని, అటవీ సంపదను తరలించారని. ఐదు వందల కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టించుకున్నారు కానీ యాభై కోట్లు పెట్టి గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేయలేదని ఆరోపించారు. ఈ మాటలన్నీ గిరిజనులలో మార్పు తెచ్చేందుకు చేసిన ప్రయత్నమేనని చెప్పక తప్పదు.

గిరిజన ప్రాంతాల్లో వైసీపీ బలంగా ఉండటానికి కారణం మత మార్పిడులు. గిరిజనులలో ఒకప్పుడు క్రిస్టియానిటీ ఉండేది కాదు. కానీ ఇప్పుడు గిరిజనులలో మెజార్టీని క్రైస్తవ మతంలోకి మార్చేశారు. ఈ కారణంగానే వైసీపీ బలంగా ఉంది. ఈ మతభావనను.. వారిబతుకుల్ని బాగు చేయడం ద్వారా మార్చి. వైసీపీకి ఆ పునాదీ లేకుండా చేయాలని పవన్ గట్టి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు రోడ్లే.. రేపు ఉపాధి సౌకర్యాలు పెంచి వారికి ప్రబుత్వం ఏం చేయగలదో చూపిస్తారని అంటున్నారు.


# 25 కేజీలు గంజాయి పట్టివేత

- ముగ్గురు నిందితులు అరెస్ట్



**జయభేరి, తిరుపతి:**

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అవిలాల చెరువు వద్ద 25 కేజీలు గంజాయి పోలీసులకు పట్టుబడింది.గాంధీ పురం పంచాయతీ ధనలక్ష్మి నగర్ కు చెందిన చాంద్ బీ, మల్లం గుంట పంచాయతీ వినాయక నగర్ కు చెందిన సాయి, ములకల చెరువు మండలం బురకాయల కోటకు చెందిన రసూల్ బీ లను అరెస్టు చేయారు. గంజాయిని తీసుకొచ్చి చిన్న ప్యాకెట్లు గా తయారుచేసి తిరుపతిలో విక్రయం చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. ముగ్గురుని అరెస్టు చేసి రిమాండ్ పంసారు.




# ఎవరికోసం ఈ విరహ వేదన

విభిన్నమైన కథలను ఎంచుకుంటూ హీరోగా తనకంటూ ఓ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు నిఖిల్. ఆయన హీరోగా నటిస్తున్న చిత్రం 'ది ఇండియా హౌస్'. సాయి మంజ్రేకర్ కథానాయిక. రామ్‌వంశీకృష్ణ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అగ్ర హీరో రామ్‌చరణ్, విక్రమ్‌రెడ్డి.వి భాగస్తులుగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. మంగళవారం సాయి మంజ్రేకర్ పుట్టిన రోజు సందర్భంగా, ఇందులో ఆమె పోషిస్తున్న 'సతి' పాత్రను పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. సంప్రదాయ చీరకట్టులో ప్రియుడి గురించి ఆలోచిస్తూ విరహ వేదన అనుభవిస్తున్నట్టుగా ఈ లుక్‌లో సాయి మంజ్రేకర్ కనిపిస్తున్నది. 1905లో జరిగే పీరియడ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతున్నదని, ప్రేమ, విప్లవం నేపథ్యం ఈ సినిమా కథ ఉంటుందని మేకర్స్ తెలిపారు. అనుపమ్‌ఖేర్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి సహనిర్మాత: మయాంక్ సింఘానియా, సమర్పణ: రామ్‌చరణ్, నిర్మాణం: అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, వి మెగా పిక్చర్స్.






## అది నిజంగా నా విజయమే

'యానిమల్'కి ముందు కూడా త్రిప్తి డిమ్రీ సినిమాలు చేసింది. కానీ గుర్తింపు రాలేదు. కానీ 'యానిమల్' తర్వాత రాత్రికి రాత్రి స్టార్ అయి కూర్చుంది. రీసెంట్‌గా ఈ అందాలభామ మరో అఛీవ్‌మెంట్ కూడా సాధించింది. బాలీవుడ్‌లో తన తోటి హీరోయిన్లందర్నీ వెనక్కు నెట్టి నంబర్‌వన్‌గా నిలిచింది. ఇది ఎలా సాధ్యం? అనుకుంటున్నారా!.. అసలు విషయం ఏంటంటే.. అసలే బాలీవుడ్‌లో స్టార్స్ తాకిడి ఎక్కువ. వారందరినీ దాటుకొని గూగుల్ సెర్చ్‌లో నంబర్‌వన్‌గా నిలిచింది త్రిప్తి డిమ్రీ. ఇది కూడా తక్కువ విషయమేం కాదు. ఈ పరిణామంపై తెగ సంబరపడిపోతున్నది ఈ అందాలభామ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'నా గురించి తెలుసుకోవాలని ఇంతమంది ఉత్సాహపడ్డారంటే అది నిజంగా నా విజయమే. ఈ క్రేజ్‌కి కారణం 'యానిమల్'. థ్యాంక్యూ సందీప్ సార్. 'యానిమల్ 2' కోసం ఎదురు చూస్తున్నా. అందులోనూ అందరూ మెచ్చేలా నా పాత్ర ఉంటుంది.' అంటూ చెప్పుకొచ్చింది త్రిప్తి డిమ్రీ.

# రాజుగారి పెళ్లి సందడి

ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్నారు హీరో నవీన్ పోలిశెట్టి. ఆయన సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై కొత్త దర్శకుడు మారి దర్శకత్వంలో 'అనగనగా ఒక రాజు' అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. గురువారం నవీన్ పోలిశెట్టి పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ని నిర్మాతలు విడుదల చేశారు. ఇందులో కథానాయకుడు పెళ్లికి సిద్ధమవుతున్నట్టు టీజర్‌లో చూపించారు. ఇందులో నవీన్ పోషించిన పాత్ర పేరు రాజు. 'రాజుగారి పెళ్లంటే ఎలా ఉండాలి?' అంటూ భోజనాల దగ్గర చమ్మక్ చంద్ర చేసిన హడావుడి నవ్వులు పూయించింది. అనంత్ అంబానీ వివాహానికి హాజరైన హాలీవుడ్ ప్రముఖుల నంబర్లకోసం, నవీన్ ఏకంగా ముఖేష్ అంబానీకి ఫోన్ చేసి మాట్లాడినట్టు చూపించడం ఈ టీజర్‌లో కడుపుబ్బ నవ్విస్తుంది. ఈ టీజర్‌లో ప్రీ వెడ్డింగ్ ఫొటోషూట్ హైలైట్. ఈ షూట్‌లో వధువుగా మీనాక్షి చౌదరి కనిపించారు. వచ్చే ఏడాది విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com